# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 24.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 229 ॥ వెల (Price) రూ.6.50 | దశమి

శుక్రవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-07. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: దశమి రాత్రి 7-25 వరకు. నక్షత్రం: అనురాధ పూర్తి. వర్జ్యం: ఉదయం 9-27 నుంచి ఉదయం 11-11 వరకు. రాహుకాలం: ఉదయం 11-03 నుంచి పగలు 12-28 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-05 నుంచి ఉదయం 9-50 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-50 నుంచి పగలు 1-35 వరకు. అమృతకాలం: రాత్రి 7-51 నుంచి రాత్రి 9-35 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

## జన్మతః పౌరసత్వం రద్దు ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి



- ఈలోపే సీ-సెక్షన్ డెలివరీలకు ఎన్నారై యువదంపతుల పరుగులు
- అక్రమ వలసలను వ్యతిరేకిస్తాం: భారత విదేశాంగమంత్రి జైశంకర్

› 7

## పింఛన్ సొమ్ము.. పన్నుకు చెల్లు!

- వచ్చిన పెన్షన్ ఇంటిపన్ను కింద జమ
- ట్యాక్స్ కడితేనే స్కీములకు దరఖాస్తట
- మంచిర్యాల జిల్లా నంనూర్‌లో వింతలు
- ఆందోళన చెందుతున్న వృద్ధులు, పేదలు
- సర్కారు తీరు దుర్మార్గం: హరీశ్‌రావు

హాజీపూర్, జనవరి 23: పింఛన్ సొమ్మును రెండింతలు పెంచుతరని ఆసరా పింఛన్ లబ్ధిదారులు ఓటేస్తే అసలే పెంచకపోగా, వచ్చే పింఛన్ సొమ్మును ఇంటి పన్ను కింద జమ చేసుకుంటూ పంచాయతీ అధికారులు దౌర్జన్యానికి దిగుతున్నారు. కొడుకుల ఇంటి పన్ను కింద వృద్ధుల పింఛన్ సొమ్మును పంచాయతీకి డైవర్ట్ చేసుకుంటున్నారు. ఇలా సుమారు 15 మంది వృద్ధుల పింఛన్ సొమ్మును ఇంటి పన్ను కింద జమ చేసుకోవడంపై వృద్ధులైన లబ్ధిదారులు › 10వ పేజీలో



తన పెన్షన్ డబ్బులను పన్నుల కోసం ఆపారని ఆరోపిస్తున్న డోకె చుక్కమ్మ

## కొందరికే రుణమాఫీ.. నిజమే!

- గ్రామసభలో అంగీకరించిన మంత్రి
- రైతులందరి రుణాలు మాఫీ కాలేదు..
- ఒక్క నేరడిగుంట ఊర్లోనే 127 మంది రైతులకు రుణమాఫీ జరగలేదు
- దామోదర రాజనర్సింహ వ్యాఖ్యలు

అందోల్, జనవరి 23: 'రైతు రుణమాఫీ సంపూర్ణంగా జరగని విషయం వాస్తవమే.. నేరడిగుంటలో 345 మంది రైతులకు రూ.2.81 కోట్ల రుణమాఫీ వర్తించింది. ఇంకా 127 మంది రైతులకు మాఫీ కావాల్సి ఉన్నది' అని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. గురువారం సంగారెడ్డి జిల్లా నేరడిగుంట గ్రామసభలో కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలిసి ఆయన పాల్గొన్నారు. రుణమాఫీ కాలేదంటూ రైతులు మంత్రి దృష్టికి తీసుకురాగా కొందరికే రుణమాఫీ జరిగిందని దామోదర అంగీకరించారు.



సంగారెడ్డి జిల్లా నేరడిగుంట గ్రామసభలో మంత్రి రాజనర్సింహ

# ఊరూరు.. నిరసనహోరు

## మూడోరోజూ గ్రామసభల్లో నిలదీతలే



ఖమ్మం నగరంలోని 53వ డివిజన్‌లో గురువారం నిర్వహించిన గ్రామసభలో అర్హులమైన తమ పేర్లు పథకాల లబ్ధిదారుల జాబితాలో ఎందుకు లేవంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న మహిళలు

- లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేకపోవడంపై కన్నెర్ర
- బుట్టాయిగూడెం సభలో ఒకరి ఆత్మహత్యాయత్నం
- పలుచోట్ల ప్రజాప్రతినిధులపై ప్రజల ఆగ్రహం
- బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారంపై ప్రశ్నల వర్షం
- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి నిరసన సెగ
- మిషన్ భగీరథ నల్లాలు కనిపిస్తలేవా.. చూపిస్తం దా!
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే వ్యాఖ్యలకు జనం కౌంటర్
- ముఖ్యమంత్రి దత్తత గ్రామంలో అధికారుల నిలదీత
- మహబూబ్‌నగర్ జిల్లాలో ఫీల్డ్ అసిస్టెంట్‌పై దాడి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 23 : ఈ ఊరు.. ఆ ఊరు అనే తేడా లేదు.. 'అనర్హుల జాబితా'లపై అన్ని ఊర్లూ ఆగ్రహంతో ఊగిపోతున్నాయి. గ్రామసభల సాక్షిగా పల్లెలన్నీ సర్కారు తీరుపై మండిపడుతున్నాయి. ఓవైపు ఆరు గ్యారెంటీల అమలుపై నిలదీస్తూనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికలో పేదలకు అన్యాయం జరిగిందని ప్రజలు తిరగబడుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, అధికార పార్టీ నేతలను ఎక్కడికక్కడ ఎండగడుతున్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలతో తమ ఆగ్రహాన్ని, ఆవేదనను, అసంతృప్తిని వెల్లగక్కుతున్నారు. రాష్ట్రంలో మూడో రోజు గురువారం నిర్వహించిన గ్రామసభలు సైతం రణరంగంగా మారాయి. పథకాలు కచ్చితంగా వస్తాయన్న ఆశతో గ్రామసభలకు పోటెత్తి నవారంతా జాబితాలో పట్టుమని పదిమంది › 6వ పేజీలో



కామారెడ్డి జిల్లా లింగంపేట్‌లో తనకు రేషన్ కార్డు ఎందుకు రాలేదని అధికారులను నిలదీస్తున్న మహిళ

## దరఖాస్తు.. మళ్లీ మళ్లీ!

› 3

- పథకాల కోసం పేదల నుంచి పదే పదే అప్లికేషన్లు
- ఆరు గ్యారెంటీలకు అరడజనుసార్లు దరఖాస్తులు
- ఏడాదికాలంగా ఇదే తంతు.. లబ్ధిదారుల బేజారు
- దరఖాస్తుల తంతుపై గ్రామసభల్లో ప్రజల ఆగ్రహం
- ప్రజాపాలనలో ఇచ్చినవి ఏమయ్యాయని నిలదీత

## మంత్రులు వర్సెస్ ఎమ్మెల్యేలు

### కాంగ్రెస్‌లో గ్రామసభల చిచ్చు

- పథకాల అమలు తీరుపై మంత్రులను నిలదీస్తున్న సొంతపార్టీ శాసనసభ్యులు
- ఎవరినడిగి అర్హులను ఎంపికచేస్తున్నరు?
- కార్యకర్తలకు జవాబు ఇవ్వలేకపోతున్నం
- పార్టీ కోసం పనిచేసినవారికి ఫలితమేది?
- ప్రజల్లో ఆగ్రహం.. క్యాడర్‌లో అసంతృప్తి
- ఇట్లయితే స్థానికసంస్థల ఎన్నికల్లో కష్టమే
- మంత్రులకు తేల్చి చెప్తున్న ఎమ్మెల్యేలు

హైదరాబాద్, జనవరి 23(నమస్తే తెలంగాణ): నాలుగు పథకాల అమలు కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు కాంగ్రెస్‌లో చిచ్చు రేపుతున్నాయి. ఈ వ్యవహారం పార్టీ ఎమ్మెల్యేలు వర్సెస్ మంత్రులుగా మారింది. గ్రామసభల నిర్వహణ, అర్హుల ఎంపిక విధానంపై సొంత పార్టీ ఎమ్మెల్యేలే భగ్గుమంటున్నారు. గ్రామసభలేంది? దరఖాస్తుల గోల ఏంది? అంటూ మంత్రులను నిలదీస్తున్నారు. బుధవారం రాత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి › 3వ పేజీలో

## పోలీస్ వేధింపుల భయం

### ఇద్దరు కూతుళ్లను చంపి మహిళ ఆత్మహత్య

- ఓ కేసు విషయంలో భర్తను పట్టుకెళ్లిన పోలీసులు
- ఆందోళన, అవమానభారంతో భార్య అఘాయిత్యం
- ఖమ్మం జిల్లా మధిర మండలం నిధానపురంలో ఘటన



మృతిచెందిన ఫ్రేజా, చిన్నారులు మెనూరుల్, మెహక్ (ఫైల్)

మధిర, జనవరి 23 : ఓ కేసు విషయంలో తన భర్తను పోలీసులు తీసుకెళ్లడంతో మనస్తాపం చెందిన భార్య తన ఇద్దరు చిన్నారి కూతుళ్లకు ఉరివేసి, ఆపై తానూ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఖమ్మం జిల్లా మధిర మండలం నిధానపురంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. నిధానపురం గ్రామానికి చెందిన షేక్ బాజీ.. వరంగల్‌కు చెందిన ఫ్రేజా (35) ప్రేమించి పెళ్లిచేసుకున్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు మెనూరుల్(7), మెహక్(5). భార్య కూలీ పనులకు వెళ్తుండగా.. షేక్ బాజీ › 11వ పేజీలో

### కాంగ్రెస్ నేత దురాగతం

## స్నేహితుడి భార్య కిడ్నాప్!

- ఎకరం భూమి కోసం అపహరించిన రియల్టర్
- తప్పించుకొని పోలీసులను ఆశ్రయించిన మహిళ
- మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, డ్రైవర్‌పై కేసు
- రంగారెడ్డి జిల్లా కొత్తూరులో ఘటన

కొత్తూరు, జనవరి 23: స్నేహితుడి భార్యను కిడ్నాప్ చేసి ఆస్తి కాజేయాలని చూశాడు ఓ రియల్టర్. రంగారెడ్డి జిల్లా కొత్తూరు సీఐ నరసింహారావు వివరాల ప్రకారం.. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌కు చెందిన ఎండ్ల శ్రీకాంత్‌కు మల్లాపూర్‌కు చెందిన రాధికతో వివాహమై ఓ కుమారుడు › 11వ పేజీలో

## ఆటోడ్రైవర్ ఆత్మహత్య



- గిరాకీ లేక కిస్తీలు కట్టడంలో జాప్యం
- ఫైనాన్స్ వేధింపులతో అఘాయిత్యం

› 11

ఇప్పటికి రాలిన మట్టిపూలు 408

## ఇద్దరు రైతుల బలవన్మరణం

- అప్పుల బాధతో ఒకరు..
- పరిహారం అందక మరొకరు

› 2

## గురుకుల విద్యార్థి అనుమానాస్పద మృతి

› 11

మంచిర్యాల జిల్లా చెన్నూరులో విషాదం


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 66 | 127 | 216 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 149 | 246 |

Conditions Apply

Issued in the interest of consumers


## ఫార్మాసిటీ రద్దయినట్టే?

- మరోసారి తేల్చిచెప్పిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- ఫార్మా కంపెనీలొస్తే ఊర్లన్నీ తట్టాబుట్టా సర్దుకోవాలె
- అధికారంలోకి వచ్చిన మూడో రోజే నిర్ణయించినం
- అందుకే స్కిల్, స్పోర్ట్స్ వర్సిటీలు పెడుతున్నం: మంత్రి
- ఫార్మా అక్కడేనంటూ హైకోర్టుకు తెలిపిన ప్రభుత్వం

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 23 (నమస్తే తెలంగాణ): 'ఫార్మాసిటీ ఉంటే ఆదిబట్ల ఉంటదా? తట్టాబుట్టా సర్దుకొని ఉన్న ఎకరం అమ్ముకొని పోతవు నువ్వు. ఎయిర్‌పోర్టు కాదు.. తుర్కయాంజల్, ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల ఖాళీ అవుతయ్. 14 వేల ఎకరాల్లో పది వేల పరిశ్రమలు వస్తే ఆ రోగాలకు ఉంటమా మనం? మేం ఇచ్చిన మాటకు కట్టుబడ్డం. అందుకే ఈరోజు ఫార్మాసిటీ లేకుండా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, అమెజాన్ డాటా సెంటర్ పెడ్తున్నం... మేం చెప్పిన మాటకు నిలబడ్డమా.. లేదా? ఫార్మాసిటీ అనేది › 10వ పేజీలో

## ఆమ్దానీ ఆగమాగం!

- ఏడాదిలో పడిపోయిన తెలంగాణ రెవెన్యూ రాబడి
- నిరుటితో పోల్చితే డిసెంబర్‌నాటికి 12వేల కోట్ల క్షీణత
- రిజిస్ట్రేషన్ల ఆదాయంలోనూ భారీగా తగ్గుదల › 10

## ప్రకటనలు సరే.. పరిశ్రమలేవి?

- దావోస్‌లో ఒప్పందాలపై పెదవి విరుస్తున్న నిపుణులు
- నిరుడు 40,232 కోట్ల పెట్టుబడులంటూ ప్రకటన
- ఏడాదిలో ఒక్కటీ పూర్తికాలె.. ఒక్క ఉద్యోగమూ రాలె
- తాజాగా లక్షా 78వేల కోట్ల పెట్టుబడులంటూ ఊదర
- ప్రభుత్వ ప్రకటనలపై ప్రజల్లో అనుమానాలు › 11

## ఏపీ-కర్ణాటక కుమ్మక్కు!



- శ్రీశైలానికి తుంగభద్ర నీళ్లు రాకుండా ఎగువనే మాయం › 10
- తెలంగాణ నోటికాడి కృష్ణా జలాలకూ ఎసరుపెట్టే యత్నం
- నావలి విస్తరణలో కన్నడిగులు.. వరదజలాల్లో ఏపీ కుట్రలు
- హెచ్‌ఎల్‌సీకి సమాంతరంగా మరో కాలువకు ప్రయత్నాలు
- రేవంత్ సర్కారు ప్రేక్షకపాత్ర..రాష్ట్రానికి నష్టం: నిపుణులు


